ABHAGYOPAKHYANAM.

A humorous poem in one canto.

BY

K. VEERESALINGAM,

Senior Pundit, Rajahmundry College.

[illegible]

THIRD EDITION.

MADRAS:

PRINTED BY N. BRAHMANANDAM NAIDU,

AT THE CHINTAMANI PRESS,

4, Adiappah Modaly Street, Porasapakam.

1892.

Price 1½ Anna.

అభాగ్యోపాఖ్యానము.

హాస్య ప్రబంధము.

ఇది

రాజమహేంద్రవరము దొరతనమువారి కాలేజిలో
ప్రధానపండితుఁడగు
కందుకూరి - వీరేశలింగముచేత,
రచియింపఁబడినది.

రెండవ కూర్పు.

చెన్నపురి:
శ్రీ చింతామణీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడినది.
1898.
దీనివెల 1½ అణా.

అభాగ్యోపాఖ్యానము.

హాస్య ప్రబంధము.

క. శ్రీరమణీహృల్లోలా । కారుణ్యలతాలవాల కాంచనచేలా
ఘోరాహవజయశీలా । శ్రీరాజమహేంద్రవరపురీగోపాలా. ౧.

వ. భవదీయకరుణాకటాక్షవీక్షాసమాసాదిత సరసకవిత్వ పటుత్వంబు పెంపున నేఁ
గల్పింపంబూనిన హాస్యరసప్రధానంబగు నభాగ్యోపాఖ్యానంబునకుఁ గథాక్రమం
బెట్టిదనిన. ౨.

క. అడవులలోఁ గడునిడుములు । గుడుచుచు ధర్మాత్మజుండు కొందలపడఁగన్
వడిఁ బరిహాసకుఁ డొకఁ డ । య్యెడకునుజనుదెంచి మ్రొక్కి యీకథ చెప్పెన్. ౩.

గీ. వింధ్యధాత్రీధరప్రాంత వంధ్యభూమి । జలములేనట్టి యొకపాడుకొలనుదరిని
దండకారణ్యమధ్యంబుఁ దనరఁ జేయుఁ । బాపసదనంబు వ్యాఘ్రాఖ్య పట్టణంబు.

క. ఆపురము లచ్చియప్పకుఁ । గాపురము, జగంబులందుఁ గలపురములలోఁ
గాపురము, పాపసమితికిఁ । దాపురము, మహాపురమలదానవతతికిన్. ౪.

క. అన్నగరంబునఁ గరము । భ్యున్నతివహియించుకుజనపుంగవకోటి
ల్యోన్నతి కోడుటఁ గాదే । పన్నగకులమెల్లఁ జేరెఁ బాతాళంబున్ ౫.

సీ. వెలయాలినింటనె విడియించి దానిచేఁ దిట్లునుదన్నులుఁ దినెడువారు
తల్లిపోయిననాఁడు దానింటనేయుండి పనియున్నదిదెవత్తు ననెడివారు
కన్నెఱికము చేయు కార్యంబునకుఁ బూర్వులార్జించుమాన్యమ్ములమ్మువారు
భోగకాంతలుగాక పొరుగువారల భార్యలను జేరి సౌఖ్యంబు గనెడువారు
విలువసారాయిసీసాలకొలఁదిఁ ద్రావి । యొడలు దెలియక వీథులఁ బడెడువారు
నగుచు మర్యాదలనుగాంతు రనవరతము । బ్రాహ్మణోత్తములా దివ్యపట్టణమున. ౬.

చ. కురుబలముం గనుంగొనుచుఁ గోటితురంగజవంబుతోడ ను
త్తరుఁ డరదంబుడిగ్గి పురికట్టునఁ బాఱియుఁ గ్రీడిప్రేరణన్
మరలఁగఁ బోరికేగుటకు నవ్వుచునుందురు పోటుబంటులై
పిఱికితనంబునం బురిని పేరువహించినరాజపుంగవుల్. ౭.

గీ. బియ్యమున వడ్లు బెడ్డలు పెక్కుగలిపి
నేతిలో నంటిపండ్లను నెఱయఁబిసికి
తప్పుతూనికతూచుచుఁ దక్కువగను
గొలుచుచును గోమటులు సొమ్ముఁగూర్చుకొంద్రు. ౯.

గీ. కూటసాక్ష్యంబు బ్రాహ్మణగురులవలన। బాగుగా నేర్చుకొని పాటుపడుటమఱచి
జూదములదొంగతనముల శూరులగుచు । శోభఁగాంతురు పురిలోనశూద్రజనులు.

చ. తనపలుముండ్లవాఁడిమిని దప్పక వాసవువజ్రమున్ జయిం
ప నతిదృఢంపుమట్ట లనుమైమఱువొప్పఁగ నేగి ముండ్లచే
ననిఁ గులిశంబుగెల్చి తనకడ్డగువేల్పులకండలొల్చి తా
నొనరెననంగ బ్రహ్మజెము డొప్పగు నెఱ్ఱనిపండ్లగుంపుతోన్. ౧౧.

చ. పురిఁదగుఁ జుట్టునుంగదిసి భూరిభయంకరలీల దట్టమై
పెరిఁగినగచ్చపెన్బొదలు పెట్టనికోటగ, లోనియీతచాల్
బురుజులుగాఁగ, దాపునను బొల్చినతుమ్మలు పెద్దముండ్లతో
సురియలుదూసి సద్భటులు స్రుక్కక కావలిగాచుతీరుగాన్. ౧౨.

సీ. మార్దవం బంగనామణులచన్నులయంద సాహసంబాహారసమయమంద
ప్రజ్ఞయంతయును దంభములుకొట్టుటయంద బంటుతనము వంటయింటియంద
మితభాషణము శాస్త్రితతులచర్చలయంద కలిమి పురంధ్రులకానులంద
నిలుకడ నెలఁతలనేత్రయుగ్మములంద ధైర్యంబు పెద్దలఁదఱుముటంద
వడి లతాంగుల వంకరనడలయంద। శాంతి యెంతయు దుష్కర్మసహనమంద
కానిమఱియెందువెదకినఁ గానరాద । నంగఁ దద్దయు నాపట్టణము వెలుంగు. ౧౩.

గీ. తివిరిపాపపుంజంబు మూర్తీభవించి । వచ్చిగుమిగూడి ప్రోల్ప్రాకారంబులకరణిఁ
బందిగున్నలు చెరలాడు సందులందు । దున్నపోతులకైవడిఁ జెన్నుమీఱి. ౧౪.

గీ. చేరినిల్చిన వంటయిల్ చేరినిల్చుఁ । గానవచ్చినఁ బరువెత్తి కానసొచ్చు
డంబుమీఱిన భటసమూహంబుతోడ । సాటియౌదురె మానవకోటినెవరు. ౧౫.

గీ. ఫీటఁగల్గిన ఘోటకకోటితోడ । నిలిచిప్రాఁకంగ నేరక నీరుసొచ్చె
వెఱచి తాఁ బేటిగుంపులు వేయునేల । పురినిబుట్టిన నుక్కైనఁబుచ్చిపోవు. ౧౬.

చ. దనుజులు మర్త్యులందునిమి తత్తనుమాంసము మెక్కిపోవఁగా
నెనసి పురంబునల్గడల నెమ్ములరాసులు భూధరంబుల
ట్లనుపమలీలనుండెఁ బ్రమథావళితోడ మనోజవైరి యా
మనికికి వెండికొండయని మాటికివచ్చుఁ బరిభ్రమమింపుచున్. ౧౭.

ఉ. కొంపలమీఁదితుక్కు గరఁగొట్టుకుపోవఁగఁ దూముకాల్వలోఁ
గంపునుగూడి తోఁటలనుగల్గిన కుక్కపొగాకుచెట్లబల్
గుంపులవాసనంగలిగి కుప్పలు నిప్పులు రాల వేఁడిలో
ముంపుచు వాయువుల్ పొలయు ముక్కునవెంట్రుకలెల్లమాడఁగన్. ౧౭.

ఉ. అంగన లూర మెల్లఁ జనునప్పుడు కూడెదమంచు లేళ్ళుఁ జి
వ్వంగులుఁ జేరి యోటువడువారని గెల్చినవారు మ్రింగఁగాఁ
బొంగుచుఁ బన్నిదంబడఁచి పోవఁగఁ జాలక లేడులోఁ డెఁ జి
వ్వంగులు గెల్చెఁ గానియెడ వానికి లేళ్ళనుజంప నేటికిన్. ౧౮.

ఉ. ఆపురమేలు రాక్షసమహాకులవారిధిబాడబుండు, కా
శీపురనాథవిష్ణుసరసీరుహసంభవపాదభక్తసం
తాపకరుండు, పుణ్యవసుధాధర వజ్రధరుండు, ప్రోల్లస
త్పాపధనంజయానిలుఁడు, దానవుఁ డొక్కఁ డభాగ్యనాముఁడై. ౨౦.

సీ. వానిదుష్కీర్తితో వాసిచెందఁగఁ బూని కుందుచుఁ జీఁకట్లు గుహలనడఁగె
వానిమైబిగితోడ వాదులాడఁగఁ బూని ఖడ్గమృగంబులు కానడాగె
వానిచాపలముతోఁ బ్రతిఁబొందఁగాఁ బూని వానరజాలంబు వనముదూఱె
వానిమాంద్యముతో సమానంబు రాఁబూని దున్నలు బురదలో దొర్లఁదొడఁగె
వానిక్రౌర్యంబుతో దినుసూనఁబూని । జడిసి వ్యాఘ్రింబు లడవిలో సంచరించె
వానికంఠస్వరంబుతో వాదుపూని । పారలె గార్దభబృందంబు బూదిలోన. ౨౧.

క. నిరతము శంభునిపూజలు । కరమొనరుచుచుండు పక్షికంతుఁడు సరియే
పరమాధమగుణుఁ డగునీ। హరదూషణపరున కవని వ్యభిచారమునన్. ౨౨.

క. వదలక వారలసమ్మతి । ముదమున దినమొకని బకుఁడు పాలియించెను వీఁ
డదరక బలవంతంబుగఁ । బదుగుర నూర్వుర దినంబుఁ బట్టినధించున్. ౨౩.

క. ధీరహితుండైతగియు న । ధీరహితుండై ధరిత్రి దీనత నేలెన్
గ్రూరాగ్రేసరుఁ డావిబు । ధారాతి తనదుచరిత్ర మతిచిత్రముగాన్. ౨౪.

ఉ. అతనికిఁ బొట్టకోసినను నక్షరమొక్కటిలేదు; కాగడన్
వెతకినఁ జెల్మిలేదు; దయ పీసమునుం గలనైనలేదు; ప్రో
న్నతనయవిద్యలేదు పదునాల్గుపుటంబులు పెట్టికాల్చినన్;
జతురత వాతపెట్టినను సత్యము జిహ్వకు రాదొకప్పుడున్. ౨౫.

వ. అతండొక్కనాఁడు. ౨౬.

సీ. ఒకదిక్కునను గుక్కలొక గ్రుక్కగాఁ గూయ నొకచెంత బలుదుంత లొలసియార్వ
నొకమూల ఖరజాల మురలీల నోండ్రింప నొకచోట గుడిసేటి యువతులడల
నొకదండ ముదిముండ లొకదండుగాఁ గూడ నొకవంక బలుకుంక లొదిగియుండ
నొకపొంతఁ గడమంతలొక దొంతరగ నుండ నొకక్రేవ మధుసేవ లొనరఁ జేయఁ
బెంటపోగులఁ జీపుళ్ళఁ బేడకుప్ప। లలుకుగుడ్డలఁ గోడియీఁకలను దనరి
డంబుమీఱిన శునకాసనంబునందుఁ। గొలువులోఁ జచ్చినట్టులు కూరుచుండె.

ఉ. ఆగతిఁ గొల్వులోన దనుజాధముఁ డుండి గులాము నొక్కనిన్
వేగమ పిల్చి వేఁటపయి వేడుక నాకిపు డుద్భవిల్లె వే
వేగమ వేఁటకాండ్ర మన వేపులఁ దోడ్కొనిరమ్ము నావుడున్
సాగి యతండు చచ్చిచెడి చాలఁగఁ జెప్పినరీతిఁ జేసినన్. ౨౮.

గీ. ముడ్డియెండియున్న మొద్దుగుఱ్ఱముమీఁదఁ। గదలకుండ నెక్కి కాళ్లు నేలఁ
దగులఁ గూరుచుండి తక్కినవారలు। వెనుకఁ జేరి తోల వెడలె నతఁడు. ౨౯.

వ. అట్లుమిడిమిడియెండం గాళ్లుగాల నెత్తిమాడఁ బురంబు వెడలి. 30.

చ. మలమున మూఁగు నీఁగల క్రమంబునఁ బీనుఁగు చుట్టుఁ జేరున
క్కలగతిఁ బుల్లెపైఁ గవియు కాకులకైవడి వేఁటకాండ్రుఁ గు
క్కలు సరదార్లు నల్గడలఁ గ్రమ్మి రయంబున నేగుదేరఁగా
వెడలె నతండు కాకములు వేపులు నక్కలుఁ గూయుచుండఁగన్. 3౧.

వ. అంత. 3౨.

చ. దనుజునిఁ జూడ సూక్ష్మతరదారుణనేత్ర యొకర్తు ముందుగా
నెనసిన మొండిగోడపయి నెక్కిన ముద్దియయోర్తు వచ్చి తా
వెనుకకుఁ ద్రోచె నందునను వెన్కకు నెమ్ములు రాలఁ గూలి మా
నిని వెసమూర్ఛపోయె వడి నెచ్చెలు లేడిచి రొక్కపెట్టునన్. 33.

ఉ. పీతశిరోజ యొక్కరిత వే దనుజుం గన గోడయెక్కి యు
ర్వీతలమందు జాఱిపడి రింగున దొర్లుచు దైత్యుఁ జేరె ని
ర్భీతమనోబ్జయై కలన బీరమునం దనుగెల్వఁ జాలు బం
ట్రౌతుల డించి తన్నుఁ గొని గ్రక్కునఁ బొమ్మని వేఁడవచ్చె నాన్. 3౪.

ఉ. బాడిదచెట్టు శుష్కకుచభాగ యొకర్తు నరాశనాథమున్
జూడఁగ నెక్కిఁ దన్మహీజసూనచయం బొగి నెండుకాయలం
గూడి సుపర్వవైరిపయి గుంపులుగాఁ బడు పెంపువాల్పఁ జె
న్నేఁడిమి మింట దైత్యుపయి వేలుపు లుల్కలు రాల్చిరో యనన్. 3౫.

చ. అటుచని యూరిబైటఁ గలయంజరియించుచు నొక్కతావునన్
బెటుకున ముందుగాఁ జెవులపిల్లిని గన్గొని కుక్కగుంపులన్
బటుమతి దానిపైఁ గవియఁబంపఁగ నవ్వియు నేగి క్రమ్మఱన్
దటుకున వచ్చెఁ గాట్లుపడి తత్పరికుక్కల ధైర్యమేమనన్. ౩౬.

ఉ. అవ్వల నూరఁబందియొక టడ్డమువచ్చినఁ దద్భటావళుల్
చివ్వకు నీటెలంగొనుచు శీఘ్రమ పర్వెడఁ బంది వారలన్
దవ్వులఁజూచి లో బెదరి దారుణభంగిని ఘుర్ఘురింపఁగా
నెవ్వడిఁ బాఱిరాభటులు నిల్వక దానికిలొంగ కుక్కనన్. ౩౭.

గీ. పందిఁ బొడువంగవచ్చినభటచయంబు । బెండువడి పందితోడనే బెదరియుఱికె
శశముఁ బట్టంగవచ్చినసారమేయ । వితతి శశకంబుతోడనే వెనుకఁ దిరిగె. ౩౮.

వ. ఇట్లు భటశ్వానంబులు బెదరి చెదరిన రాక్షసాధ్యక్షుండు రూక్షవీక్షణుండయి కుర్కుర మర్కట మార్జాల శశకాద్యనేకాక్షుద్రమృగకులంబులఁ బొలియించి మృగయావినోదంబు సలుపుచుండ నొక్కచో నొకతరక్షువువీక్షించి తురంగంబు భయాకులాంతరంగంబయి యికిలించుచు నపరాహ్ణసమయంబున సరోవరసమీపంబున బురదనేల నతనిఁ గూలవైచి చనినయనంతరంబ యంతకుమున్న విట్చరంబుచేఁ దఱుమంబడి యచ్చట డాఁగియున్నభృత్యుండొక్కరుండు చనుదెంచి లేవనెత్తిన. ౩౯.

గీ. బురదతుడిచికొనుచుఁ బొక్కుచుఁజను దెంచి । యతని గ్రుచ్చియెత్తి యాదరించి
పందిచేతఁబడక పఱచివచ్చినయట్టి । పౌరుషంబుకొంత ప్రస్తుతించె. ౪౦.

వ. అట్లు సేదదేఱి తీరస్థితవటమహీరుహచ్ఛాయం జేరి భృత్యసహితంబుగా నందు విశ్రమించియున్న యవసరంబున. ౪౧.

చ. శునకమురోదనంబుగతి సూకరనాదముభంగి గార్దభ
స్వనమువిధంబునన్ బ్రబలసైరిభరావముపోల్కి దవ్వులన్
వినఁబడె రాక్షసాధమునివీనుల కెంతయు విందుసేయుచున్
ఘననినదంబు భూమిధరగహ్వరజాలము మాఱుమ్రోయఁగన్. ౪౨. ✓

శా. ఆనాదంబతఁడాలకించి మది నాహాయంచు భావించిచి
త్తానందంబున భృత్యునింబిలిచి నీవాచప్పుడే తెంచును
స్థానంబారసి వేగ మాధ్వని ప్రభూతంబౌటకుంగారణం
బానందంబునఁ జేరఁబోయి కనిరమ్మా యెవ్వరట్లార్చిరో. ౪౩. ✓

క. ఆనాదము విన్నంతనె । మానసమున కెన్నరానిమమత జనించెన్
శ్వానని నాదమొ యొకఖర । యానని నాదంబొ వేగ నారసి చెపుమా. ౪౪.

చ. అనవిని భృత్యుఁ డాక్షణమ యానతిఁ గైకొని గట్టుడిగ్గి కా
ళ్ళను బెనుముండ్లు గ్రుచ్చుకొనలాగుచు బ్రొగ్గుచు వేగ లేచుచున్
జనిచని డొంకముండ్ల మెయి సర్వముఁ జీరుకుపోవ నోర్చుచున్
బొనుపడుచున్న పాడుగుడిపొంతను మొద్దగుచాపరాతిపైన్. ౪౫.

మ. కనియెన్ దానవదూత సూక్ష్మనయనన్ గాలాంతకాకారని
ర్ధనజీవన్ ఖరవాణిఁ గీశసమవక్త్రిన్ రక్తవర్ణాలకన్
గనదుద్యద్వసుధాధరాంచితవలగ్నన్ భూరినీలాధరన్
ఘనదేహన్ లసదుష్ట్రియాన విలసత్కాంతాకదంబాధమన్. ౪౬.

చ. కనుఁగొని దైత్యుచెంగటికిఁ గ్రమ్మఱ వచ్చి యతండువల్కె నో
దనుజకులావతంసమ ముదంబున నీవటు నన్నుఁ బంపఁగా
ఘనమగుముండ్లచెట్లనక కంకరరాళ్ళన కెంతదూరమో
చనిచని పాడుదేవళముచక్కిని నేను మహాద్భుతంబుగన్. ౪౭.

సీ. వ్రేలుచన్నులు కొంత బిలము వెల్వడి క్రిందఁ జనుకొండచిలువలజంటగాఁగ
నేత్రాంతములనుండి నెవ్వడిఁ బఱతెంచు కన్నీళ్ళు సెలయేటిగములుగాఁగఁ
గర్ణరంధ్రంబులు ఘనవక్త్రబిలమును రమణీయతరగహ్వరములుగాఁగ
గాత్రమంతట నిక్కుఘనరోమసంఘంబు ధాత్రీరుహములబృందంబుగాఁగఁ
గుఱుచలౌ యెఱ్ఱవెండ్రుకగుంపులడరి । యడవిదహియించునట్టి దావాగ్ని గాఁగ
గొప్పపర్వతముకరణిఁ గూరుచున్న । పొలఁతిఁ గంటిఁ బురాకృతపుణ్యమునను. ౪౮.

వ. తదీయరూపాతిశయంబులు వివరించెద నాకర్ణింపుము. ౪౯.

చ. చెడుగుల నేఱి యొక్కగుమిచేసి విధాత్రుఁడు గార్దభంబులన్
బుడమి సృజింప వానిమెయి భూరికురూపము చాలమిం బదం
పడి యొనరించె లొట్టియల వానికి మిక్కిలి కుస్వరంబు చే
పడమి నొనర్చె నేర్పుమెయి భామను రెండునుగల్గియుండఁగన్. ౫౦.

చ. పవలునునుండు పెద్దమము పాడుగుణంబులు రూపుదాల్చి యీ
భువనములోనఁ గ్రుమ్మరఁగఁ బుట్టినభీకరవిగ్రహంబు బాం
ధవనిచయంబు నేచ వసుధాస్థలిఁ గల్గుపిశాచభామ తా
భువిఁ జరియించుసంపదలముద్దియయక్క నెలంత యెంతయున్. ౫౧.

ఉ. చారునగంబులన్, ధనువు, సంపెగపూవును, గెంపుఁ గూర్చి, సిం
గారపుఁజన్నులన్, బొమల, ఘ్రాణము, వాతెఱఁ జేసి, బ్రహ్మ తా
వారక వానికర్కశత, వంకరఁ, బచ్చన, రక్తకాంతిఁ బెం
పారఁగఁ దీసి చేసె, మెయి, యూరును,గన్నులఁ, గుంతలంబులున్. ౫౨.

చ. ఘనతరమధ్యభారమునఁ గంపమునొందెడునూచకాళ్లు పెం
పొనరఁ బిఱుందులుం ఘనతనొందినఁ దాళఁగలేవటంచుఁ దా
వనరుహగర్భుఁ డెంతయును వంత మదిం దలపోసి సూక్ష్మలో
చనకుఁ బిఱుందులు న్మిగుల సైకముగానొనరించె నేర్పునన్. ౫౩.

గీ. కొమ్మగాదది మేటిపెద్దమ్మగాని । బాలగాదది యముచేతికోలగాని
కన్నెగాదది బలిసినదున్నగాని । నారిగాదది జనులకుమారిగాని. ౫౪.

గీ. అట్టి కన్నియయును నీవు ననఁగి పెనఁగి । కనరులేనట్టి మమతలఁ గలసిరేని
యెందునీత చెట్టుపయిఁ గోరిందతీఁగె । యల్లుకొనురీతిఁగాదె యోయమరవైరి. ౫౫.

చ. అని చెలికాఁడు తెల్పుటయు నాక్షణ మారజనీచరేంద్రుఁడున్
మనమున సంతసంబడర మానినిఁజూడఁగ మిత్రుఁడెంట నే
చనియెను ద్రోవలోఁగలుగుసర్వమహీజలతావిశేషముల్
గనుఁగొనుచున్ మృగావళులఁగాంచుచు డొంకలముండ్లఁజూచుచున్. ౫౬.

చ. కనుఁగొను సంగడీఁడ యదె గట్టుకుఁజేరువ గచ్చతీఁగ మిం
చినతమి గట్టిగా ముసిఁడిచెట్టును జుట్టుకయుండె మేలుమేల్
దనుజకులాగ్రగణ్య నిను దారుణలీలఁ గవుంగిలించి యా
వనితయు నట్టులే మిగులవంతలఁబెట్టి కలంచు మీఁదటన్. ౫౭.

క. తెప్పానపకాయలఁగను । ముప్పాలబలుముండ్లఁ బెచ్చులూడెను సఖుఁడా
యప్పడఁతిచన్నుతిత్తులఁ । దప్పక నీవట్లుచీరి తనరెదు నాథా. ౫౮.

క. చూడుమదె గార్దభాంగన । తాడనమొనరించెఁ దనదుధవుని వయస్యా
చేడియ నిన్ననుసరసం । బాడెడునపు డిట్లుతన్ను నమరవిరోధీ. ౫౯.

క. ఇటు లన్యోన్యంబును ము । చ్చటలాడుచు నేగియేగి చామను గుడిచెం
గటఁ గని మేనువడంకఁగ । నటనుటతో నిర్జరారి యనియెనుదనలోన్. ౬౦.

ఉ. దీనిని నేనువేఁడినను దిట్టునొ కొట్టునొ లోనికేగునో
మానిని బల్మిఁబట్టుటయు మంచిదిగాదని యూరకుండి నే
సూనశరార్తినెక్కుడణి స్రుక్కుడు నేవిధినైన నిప్పుడీ
చానను గూడువాఁడనని చప్పుడుసేయక మెల్లమెల్లఁగాన్. ౬౧.

చ. వెనుకకువచ్చి చేయొడిసి వేగనుబట్టిన లేచి దానవున్
గనుఁగొని కొమ్మ తానెడమకాలున ముందరిపండ్లురాలఁ దా
చినఁ దగనోర్చి నెచ్చెలియు ఛీయన వెండియుఁ గౌఁగిలింపఁ జూ
చినఁ జెలి భీతి గర్భగుడి చేరెను దల్పులువైచి గొబ్బునన్. ౨౨.

ఉ. అంతట దైత్యుఁడుం దలుపులల్లనఁగుద్దుచు నిన్నుఁగూడ కొ
క్కింతయుఁ దాళలేననుచు నేడ్చుచు లబ్బున మొత్తుకొంచు ఘ
న్నంతయుఁగూలి పైఁబడినయట్లు వితాకునఁగూరుచుండ నా
చెంతకుఁ దార్పుకత్తెయొకచేడియ వచ్చె మెలంతసారయన్. ౨౩.

గీ. వచ్చి గుడిచెంతఁగూర్చున్నవారిఁగాంచి। మీరు రక్తవర్ణాలక సైరిభాంగి
మర్కటానన పర్వతమధ్యభార। వనితనెందైనఁ గంటిరేయనుచునడుగ. ౨౪.

ఉ. దానవభర్తవల్కు వనితా వినుమిచ్చటి కేను వేఁటకై
సేనలఁగూడివచ్చి గుడిచెంగట నేడ్చుచునున్నదాని నీ
వానతియిడ్డలక్షణములన్నియుఁ గల్గినదాని నొక్కకీ
శాననఁ గాంచి కేలొకటనంటిన నీగుడిదూరె నివ్వెఱన్. ౨౫.

ఉ. ఆకనుదోయిసూక్ష్మతయు నాచనుతిత్తులమార్దవంబు నా
మైకఠినత్వసంపదయు మానిని నేఁ గనుఁగొన్నయంత నే
నాకరగాత్రిపై మనసుపొచ్చెను నిక్కువ మెట్టులైన నా
కాకపివక్త్రిఁగూరిచి రయంబున నేలుము నీకుమ్రొక్కెదన్. ౨౬.

ఉ. ఎయ్యది యూరు దీనివిభుఁడెవ్వఁడు పుట్టినవంశమెద్ది పే
రెయ్యది యొంటిగా నిచటి కేటికివచ్చె నిటేడ్వఁ గారణం
బెయ్యది నాకుఁజెప్పఁగదవే కలరూపు కిటీంద్రయాన నీ
వెయ్యదిగోరినన్ సరగనిచ్చెద దానిని నన్నుఁగూర్చినన్. ౨౭.

చ. అన నదివల్కు నోజనవరా ఖరగామినిరీతిఁ జెప్పెద
న్వినుము సుబుద్ధినాఁబరఁగునీయమభర్త యతండు రూపునన్
మనసిజుగెల్చునైనఁ జెలి పల్లవసంగతి యెప్డుకోరు గ్ర
క్కునఁ బొరుగింటిపుల్లనగుకూరయుఁ దా రుచిగాదె యేరికిన్. ౨౮.

ఉ. నిన్నటిరాత్రి యీమె యొకనీచభుజంగునిఁ గూడుచున్నచోఁ
గ్రన్ననవచ్చి వల్లభుఁడు కన్గొని కోపముతోడ వీఁడు నేఁ
డిన్నడిరేయి యొంటి మనయిల్లుచొరంగ నిమిత్తమేదియో
యున్నది యున్నయట్లు చెపు మూరక దాపక యన్న విన్ననై. ౨౯.

గీ. బొంకుటకుఁ జేతఁగాక యీయంకులాడి । నోర గుటకలు మ్రింగుచు నూరకున్నఁ
గాంచి కోపించి యొకపెద్దకఱ్ఱతోడ । వీపుబద్దలుగాఁగొట్టె వెలఁదినతఁడు. ౨౦.

ఉ. కొట్టిన మొత్తుకొంచు వడిఁగ్రుడ్డుల నీరొగిఁ గ్రుక్కుకొంచుఁ బెన్
అట్టులఁబెట్టి వీధిఁబడి తాగతనంబునఁ బాఱివచ్చి యీ
కట్టిఁడిఅంకులాడి తనకాపురమూడుటకోర్చి దేవళం
బెట్టులుదూఱెఁ గన్గొనఁగ నిట్టివెయాఁగద జారిణీగతుల్. ౨౧.

వ. అనికురంగగమన సవిస్తరంబుగా నామెయుంగుబోఁడి తెఱంగెఱింగించి తలుపుచేరి
యిట్లని పిలువందొడంగె. ౨౨.

ఉ. డాయనుభీతిఁబొంద మగఁడా యనుఁ దల్పులు తీయరాదె రం
డాయనుఁ బల్కవేమి చెవుడాయను సొమ్ములువెట్టు అంకుముం
డాయను వేగరావె మొఱడాయను లోపలఁజేరి యేడ్వ గా
డాయను సిగ్గుఁబూనుటిపుడాయను నెచ్చెలి మాటిమాటికిన్. ౨౩.

తే. గొంతుపగులంగ వినువారి కెంతొ చెవులు । తడకలునుగట్ట నాలుకపిడచవాఱ
నెంతయార్చినఁ జెవిఁజొరనీకయుండె । దున్నపోతుపై వర్షంబు తొరఁగినట్లు. ౨౪.

చ. తడిసినసుల్కకుక్కగతిఁ దామ్రశిరోరుహ యంతకంతకుం
గడుబిగియంగఁజూచి తటకాపడి గుండెనుఱాయిపడ్డ వే
నడవఁగలేక గోడదరినక్కతెఱంగునఁ గాచియున్నయా
చెడుదనుజుండు నెత్తికిఁ గఁజేతులువచ్చెనటంచు రోఁజుచున్. ౨౫.

ఆ. కొంతసేపు పాడుగుడిచెంతఁగూర్చుండి । రోదనంబుచేసి రోసి కూర్కి
తలుపుతీయుజాడఁ గలదైనఁ గానక । విసిగి దూఱిఁగొంచు వెడలెగుడిని. ౨౬.

చ. అటువలె దేవళంబపుడె యాయమతోడను దానవేంద్రుఁ డు
త్కటమగుకిన్కతో వెడలి గార్దభగామినిమీఁది ప్రేమచేఁ
బటుకునఁబాయలేక నుదిఁ బాలిమిఁ దాలిచి పొంతనిల్చి మి
క్కుటమగుదీనభావమునఁ గూర్చిబయలుడ్వ దూఱి కిట్లనున్. ౨౭.

క. ఓసీ నను నీవిపుడీ । కాసరనిభగాత్రితోడఁ గలిపెదవేనిన్
గాసులపేర్చిచ్చెద నీ । యాసకుఁదగినట్టిరొక్క మటులుండఁగన్. ౨౮.

తే. అనిన నదియెంతపనియని యపుడె బయలు । దేఱి దేవాలయంబును జేరఁబోయి
మెల్లఁగా మిత్రురాలిని మేలుకొల్పఁ । బిలిచినంతనె యాజెంత తలుపుతీసె. ౨౯.

క. తలుపునుదీసినవెనుకను । బలుకులు చెవిలోనఁ గొన్ని బహురమ్యముగా
నలువొప్పఁగఁజెప్పిన విని । యలఖురవాణియు విచారమంతయుఁదీఱన్. ౩౦.

క. చెలికత్తియతో గుసగుసఁ । బలుమాఱు నుమాటలాడి బహుధనమును సో
మ్ములు వలువలునుఁ రాక్షస । కులబాడబుఁ డియ్యనొప్పుకొన్న సువార్తన్. ౨౧.

ఉ. తిన్నఁగ విన్నపిమ్మటను దీయనిమాటలు చెప్పి వానితోఁ
గ్రొన్ననవిల్తుకయ్యమునఁ గూడుట కుబ్బున సమ్మతించె నా
చెన్నఁటిదూతియు న్మరల శీఘ్రముగా దనుజాధమాధమున్
దెన్నునఁగాంచి సర్వమును దెల్పి సురాలయబాహ్యభూమికిన్. ౨౨.

తే. తోడుకొనివచ్చి గుడిలోన దూఱుమనుచు । సైగచేసిన వాఁడును వేగఁజొచ్చి
తలుపు లోపలబిగియించి తగినయంత । గబ్బిలపుపెంటగమ్మునఁ గంపుకొట్ట. ౨౩.

తే. ఉక్కలోనాపెతో సౌఖ్యమొందుచుండె । మిగులఁదనలోనగుటకలు మ్రింగుకొనుచుఁ
జేతులొండొంటితోఁ జేర్చి దూతికయును । గడపముందటఁ గావలి కాచుచుండె.

తే. ఈకథానాయికయయినయిగురుఁబోఁడి । మగఁడుకొట్టినవీథులుమాఱు మ్రోయఁ
బెద్దపెట్టున నేడ్చుచు వీడువెడలి । పోయి యెందును గనరాకమాయమయిన. ౨౪.

సీ. ఏనూతిలోపల నేగికూలెనోయంచు భయపడి మగఁడును బంధువులును
వీథివీథులవెంట వెదకుచుఁ బఱతెంచి జాడలఁబట్టి యాపాదుగుడిని
జేరియచ్చోటను జిడుముపొక్కులు గోకుకొంచును గడపలోఁ గూరుచున్న
దూతికఁ బొడగాంచి దుర్మార్గురాలై నయీలంజె యెదియుండమూలమున నె
మనకు నిన్నిపాటులు వచ్చెననుచుఁ బలికి । యందఱును జేరి యాదూతినంటఁగట్టి
నెమక సున్నములోనికి నెముకలేక । యుండ దంచిరి పిడిగుద్దులొకటఁ బఱపి. ౨౫.

గీ. అటుపిదప నర్ధచంద్రప్రహారములను । దానియబ్బతోడను జెప్పుకొనుబంచి
వెనుక దేవాలయముతల్పు వేసియుంట । కాంచి లోపల నెవ్వరో కలరటంచు. ౨౬.

క. ఊహించి తలుపులొక్కట । బాహాబలమొప్పగుంజి పగిలినమీఁదన్
సాహసమున లోఁజొరఁబడి । దేహంబంతయుఁ జెమర్ప దిగులున మూలన్. ౨౭.

గీ. ఒదిగివడఁకుచున్నయుష్ట్రియాననుఁ రాక్ష । సాధముని జూచి యలుకతోడ
వీసెగుద్దులొకట వేనవేల్ కురిపించి । కొప్పు జుట్టుఁ బట్టి గుంజియీడ్చి ౨౮.

గీ. వెలుపలికిఁదీసికొనివచ్చి వీపుమీఁద । ముఖముమీఁదను మెడమీఁద ముక్కుమీఁద
మఱుగుగుద్దులవానలు మచ్చుచూపి । పిండిపెట్టి రభాగ్యుని నిండుగాను. ౩౦.

గీ. దెబ్బలకుఁదాళఁజాలక దితిజవరుఁడు । తిరుగఁబడి బండతనమునఁ దెగువచేసి
వారితోడను బోరాడ వడిఁగడంగ । వారలందఱు నాగ్రహావార్యవృత్తి. ౩౧.

చ. తటుకునఁ జుట్టుముట్టి పదతాడనకూర్పరఘట్టనంబులన్
జిటిపొటిమొట్టికాయలను జేరలనిండినచెంపకాయలన్

బటుతరముష్టిఘాతములఁ బల్లులును స్వేదచల్లి దేహముం
తట రుధిరమ్ము గ్రమ్మఁ గఠిదైత్యుని నెట్టనివానిఁ జేసినన్. ౯౨.

ఉ. తాళఁగలేక సొమ్మసిలి దానవుఁ డల్లనమూర్ఛవోవఁగా
బాలికబంధువుల్లని యభాగ్యుఁడు చచ్చెనటంచు నెంచి యా
భీలతఁ జాపలోపలను బెట్టి యభాగ్యునిఁ జుట్టికట్టి దే
వాలయపూర్వభాగమునయందలిగోతను వైచిరొక్కటన్. ౯౩.

క. వైచి పురంబు తలారులు । చూచిన మోసంబువచ్చుఁ జూడకయుండన్
వేచనవలె నని గొబ్బున । నాచంచలహృదయుఁ గొంచు నరిగిరి పురికిన్. ౯౪.

వ. అంత నిచ్చట. ౯౫.

గీ. విచ్చురంబుతఱుమ వెఱచిపర్విడివచ్చి । గోతియందు దాఁగి కూరుచుండి
పందిగుంపులచట బయలనుదిరుగుచు । నునికిఁ జేసి భయికిఁ జనఁగ నోడి. ౯౬.

క. భటులిరువురు గర్తమునం । దటునిటు వీక్షించుచుండి యచటునఁ దమపై
నటు దయ్యమువలె శవమొ । క్కటిపడిన మూర్ఛపొంది ఘటికావ్వయికిన్. ౯౭.

క. తెలివొంది కనులువిప్పుడు । నలశవముం గదలఁజొచ్చె నాభూరులకున్
గళవళ మనుమడికాఁగను । బెళపెళయని చాపచుట్టు బిట్టుగ మ్రోయన్. ౯౮.

ఉ. అంతట నాభటద్వితయ మాత్తఁదలంకుచుఁ బైకిఁ బోయినన్
గంతునవచ్చి ఘుర్ఘురము గ్రక్కునఁ జంపునొ క్రిందనుండినన్
సంతసమాఱ దయ్యమిది చంపునొ యక్కట యేమిబుద్ధి యం
చెంతయుఁ జింతనొంది పనియేమియుఁ దోఁచకయుండ నింతలోన్. ౯౯.

గీ. చాపలోనుండి "సునులార! చానకుండ । బంధములువిప్పి నన్నింత బ్రతుకఁ జేయుఁ"
డనెడువాక్యంబు వినవైన నానవాలు । పట్టి తమరాజుస్వరమాట నడిచెతెంగి. ౧౦౦

గీ. కట్లు విప్పితీయఁ గాయంబునిండను । గాయములు చెలంగఁ గనులువిచ్చి
దైత్యనాథుఁడపుడు తనప్రాణభృత్యుల । యాననములఁ జూచె దీనవృత్తి. ౧౦౧.

క. అన్యోన్యముఖాలోకన । ధన్యత్వముఁ జెంది భటులు దను జేంద్రుండున్
సన్యస్తభయభ్రాంతత । నన్యోన్యక్షేమవార్త లాడసి రెల్లన్. ౧౦౨.

క. ఆడసి తమకొదవినయా । ఘోరాపదలెల్లఁ బాసి సుట్టాపిట్టితో
ధారుణిలోఁ గ్రమ్మఱఁదా । మీరీతి స్థలఁగఁ గనుట నెలయింగనుచున్. ౧౦౩.

గీ. రాజు తమచెంతనున్న దైత్యంబుకతన । బయలఁ దిరిగెడుకిటులకు భయముపడక
విభునితోఁ గూడి యాగోయి వెడలఁజూడ । జేచుటకు రాజు కాలు త్రెళకపోయె.

క. ఆప్తైరిభార్యబంధులు । చేసినయుపచారమహిమచేతను జరణం
బాసమయంబున దనుజా । గ్రేసరునకు వశముగాక కీలుతొలంగెన్. ౧౦౫.

క. అదిగని సందేహింపక । సదుపాయధురీణులైనసద్భటవర్యుల్
ముదమునఁ బైకెక్కినృపున్ । సదమలగతి నీడ్చి రతఁడు శ్రమచేమూల్గన్. ౧౦౬.

శా. ఎంతో కష్టముమీఁద దైత్యవిభుఁ బైకిట్లీడ్చి యామీఁదటన్
వంతు ల్వెంబడి మోవ నెంచి యదియున్ భారంబుగాఁదోఁచినన్
స్వాంతంబు ల్చలియింపఁ జింతిలి మహోపాయంబుఁ గన్పెట్టి య
త్యంతంబు న్మదిసంతసిల్లి గుడిచెంతం జేరి యొక్కుమ్మడిన్. ౧౦౭.

క. పందిరిగడలనురెంటిన్ । సందిటఁ గొనివచ్చికట్టి సద్వాహనమున్
సుందరగతిఁ జేసి మహా । నందముతో రాజు నందు నయమొప్పారన్. ౧౦౮.

క. శయనింపఁజేసి యిద్దఱు । దయతోడ న్మూపుపైనిఁ దద్వాహనమున్
గయికొని పరమపదంబున । కయి చేర్చుమహానుభావుకరణిని నృపునిన్. ౧౦౯.

వ. వహియించి మృగయావినోదమహోత్సవంబు నిర్వర్తించి పునఃపురప్రవేశంబుచేయ
నవధరించు నవనీధవపుంగవుం బురవీథుల నూరేగించు మహావైభవం బపూర్వంబై
యుండె నాసమయంబున. ౧౧౦.

సీ. అత్యద్భుతంబైన యావాహనంబును వీక్షించి కుర్కురవితతి మొఱుఁగ
వీధివెంటను బోవు విధవాంగనలు చూచి శవమని వెనుకకు సరగ నరుగఁ
బయినుండి బాధచే వడిమూల్గుటాలించి తమచుట్టమని ఘూకతతులు చేరఁ
గ్రొత్తగా శవవాహకులు వచ్చి రెందుండియని ప్రాంతవాహకు లడుగుచుండ
శ్వాననినదంబు మాగధస్తవముగాఁగ । విధవలభయస్వరములు దీవెనలుగాఁగ
ఘూకఘూంకారములు వాద్యఘోషములుగ । నగరుచొత్తెంచె నాతఁడు నడిమిరేయి.

వ. ఇట్లు పరమరహస్యంబుగా నంతఃపురప్రవేశంబుచేసి. ౧౧౨.

ఉ. మంచముమీఁద దేహమిడి మూల్గుచు మూల్గుచు బాధనొందుచున్
జంచలదృష్టిఁ జూచుచును జారులకెప్పుడు నిట్టిపాటులే
మించుగ సంభవించునని మించువెత న్మదిలోఁదలంచుచున్
బంచత యింతకంటె బహుభంగుల మేలనుచు న్వెతంబడెన్. ౧౧౩.

గీ. వైద్యులను బిల్వనంపించి వారిచేత । నౌషధంబులు చేయించి యక్కజముగ
బాధకు సహింపలేక యభాగ్యనృపుఁడు । మందుపట్టింపక శరీరమందొకింత. ౧౧౪.

క. వరుసగ మొలయు మొదలయును । శిరమును గరములును వాఁచి చెప్పంగఁ గపి
శ్వరులెవ్వారును నొల్లని । మరుదశ మావస్థ నతఁడు మానక చెందెన్. ౧౧౫.

క. ధరణి నభాగ్యమహాసుర । చరితము విన్నట్టిపుణ్యచరితుల కెల్లన్
బరవనితారతి చెడునని । పరిహాసకుఁ డానతిచ్చెఁ బాండుసుతునకున్. ౧౧౬.

క. ధరణీజనమందారా । సురమునిగణనుతవిహార సుగుణాధారా
పరిభావితరిపువీరా । దురితనిచయఘనసమీర దుఃఖవిదారా. ౧౧౭

మాలి. అనుపమగుణసాంద్రా యాదవాంభోధిచంద్రా
జనఘననుతిపాత్రా సజ్జనాంభోజమిత్రా
వనధికృతవిహారా వల్లవీచిత్తచోరా
దనుజచయవిరామా దర్పితారాతిభీమా. ౧౧౮.

గద్యము. ఇది శ్రీమత్సకలసుకవిజనవిధేయ కందుకూరి వీరేశలింగ
నామధేయ కల్పితంబయినయభాగ్యోపాఖ్యానంబను
హాస్యప్రబంధంబునందు సర్వంబును
నేకాశ్వాసము.